VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్
శనివారం 23.05.2026

సంపుటి: 07 సంచిక: 348
పేజీలు: 12 వెల: రూ. 5/

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH

Velthuru Newspaper



వరి కొయ్యకాలు
## తగులబెట్టవద్దు
రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

02

# నిమ్స్ రికార్డు రేవంత్ అభినందనలు

- 2 వేల కిడ్నీ మార్పిడులతో నిమ్స్ అరుదైన రికార్డు
- వైద్య బృందాన్ని అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి
- కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో నిమ్స్ ఘనత
- దేశంలోనే అరుదైన మైలురాయి సాధించిన యూరాలజీ విభాగం
- దక్షిణ భారతంలో నిమ్స్‌కు తొలి స్థానం
- దేశవ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచిన నిమ్స్
- 95 శాతం మార్పిడులు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితం


హైదరాబాద్ వెలుతురు మే 22

హైదరాబాద్ లోని నిజాం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశంలోనే అరుదైన మైలురాయిని చేరుకుంది. నిమ్స్ యూరాలజీ విభాగం 2 వేల కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి ప్రత్యేక రికార్డు సృష్టించింది. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడు తున్న వేలాది మంది రోగులకు జీవన భరోసా కల్పిస్తూ నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ విజయంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

**సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు**

నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కిడ్నీ బాధితులకు

..మిగతా 2లో




'కాక్రోచ్ జనతా పార్టీ' వెనుక
# విదేశీ కుట్ర?




- అనుమానిస్తున్న కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు
- సోషల్ మీడియాలో సీజేపీపై నిఘా
- సీజేపీ కార్యకలాపాలపై భద్రతా సంస్థల దృష్టి
- నిరుద్యోగ యువత అసంతృప్తిని వాడుకుంటున్నారనే అనుమానాలు
- కొద్ది రోజుల్లో కోట్ల ఫాలోవర్లపై ఇంటెలిజెన్స్ ఆరా
- సీజేఐ వ్యాఖ్యల తర్వాత సోషల్ మీడియాలో వ్యంగ్య ఉద్యమం

ఢిల్లీ వెలుతురు మే 22

'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) పేరుతో సోషల్ మీడియాలో ప్రారంభమైన వ్యంగ్య ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కొద్ది రోజుల వ్యవధిలోనే కోట్ల సంఖ్యలో ఫాలోవర్లు పెరగడం, యువత భారీగా స్పందించడం భద్రతా సంస్థల దృష్టిని ఆకర్షించింది. ఈ డిజిటల్ ఉద్యమం వెనుక విదేశీ శక్తుల కుట్ర ఉండొచ్చనే అనుమానాలతో కేంద్ర నిఘా సంస్థలు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. దేశంలో నిరుద్యోగం, పరీక్షల నిర్వహణలో వివాదాలు, ఆర్థిక సమస్యలతో యువతలో పెరుగుతున్న అసంతృప్తిని ఆసరాగా చేసుకుని కొందరు అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారనే కోణంలో ఇంటెలిజెన్స్ అధికారులు పరిశీలిస్తున్నారు.

..మిగతా 2లో



## భారత్ సైప్రస్ సరికొత్త మైత్రి

2

- వ్యూహాత్మక భాగస్వామ్యం'గా మారిన ద్వైపాక్షిక సంబంధాలు
- ఇరుదేశాల బంధానికి కొత్త వేగం, కొత్త ఆశయాలు
- రాబోయే ఐదేళ్లలో పెట్టుబడులను రెట్టింపు చేయడమే ప్రధాన లక్ష్యం
- డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఫిన్‌టెక్, పరిశోధన రంగాల్లో ఒప్పందాలు
- ఉగ్రవాద నిరోధానికి, సరిహద్దు ముప్పలను అడ్డుకోవడానికి గ్రూప్ ఏర్పాటు

ఢిల్లీ వెలుతురు మే 22

భారతదేశం, యూరోపియన్ దేశమైన సైప్రస్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహ సంబంధాలు ఇప్పుడు మరో ఉన్నత స్థాయికి చేరుకున్నాయి. ఇరుదేశాలు తమ బంధాన్ని సాధారణ స్థాయి నుంచి 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుకున్నట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారికంగా ప్రకటించారు. కాలపరీక్షకు నిలిచి, మరింత బలపడిన భారత్‌సైప్రస్ అనుబంధానికి ఈ కొత్త భాగస్వామ్యం ద్వారా సరికొత్త ఆశయాలు, అద్భుతమైన వేగం లభిస్తాయని

..మిగతా 2లో



నేడు యాదాద్రికి

రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

# సీఎం రేవంత్

## రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం
## ప్రత్యేక దృష్టి

- యాదాద్రికి వచ్చిన కంచి కామకోటి పీఠాధిపతి యాదాద్రికి
- శంకర విజయేంద్ర సరస్వతి స్వామి సమక్షంలో కార్యక్రమం
- భక్తులకు మెరుగైన సదుపాయాలే లక్ష్యమని ప్రభుత్వం
- యాదాద్రిలో ఆధ్యాత్మిక వాతావరణం
- భారీగా భక్తులు, ప్రజాప్రతినిధుల హాజరు అవకాశం
- భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాలకు వేదికగా యాదాద్రి

హైదరాబాద్ వెలుతురు మే 22

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు (శనివారం) యాదాద్రి ఆలయాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో చేపట్టనున్న రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రిని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పలు మౌలిక వసతుల పనులను చేపడుతోంది. యాదాద్రి ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఈ నిధులను వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయ పరిసరాల విస్తరణ, రహదారులు, పార్కింగ్, భక్తుల వసతి, తాగునీరు, పరిశుభ్రత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సమాచారం. భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రభుత్వం దృష్టి సారించింది.

..మిగతా 2లో



2

24 రాజ్యసభ స్థానాలకు
## షెడ్యూల్

- జూన్ 18న పోలింగ్
- 10 రాష్ట్రాల్లో ఖాళీ కానున్న 24 స్థానాలు
- జూన్ 1న నోటిఫికేషన్ విడుదల
- నామినేషన్లకు జూన్ 8 వరకు గడువు
- జూన్ 9న నామినేషన్ల పరిశీలన
- జూన్ 11 వరకు ఉపసంహరణ అవకాశం



2

## 'ఐఏఎస్‌ల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమేనా?'

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- క్రీమీ లేయర్ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ
- ఆర్థికంగా ఎదిగిన వర్గాలపై కోర్టు ప్రశ్నలు
- తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్‌లైతే అవసరమేంటని వ్యాఖ్య
- రిజర్వేషన్ల అమలులో సమతుల్యత అవసరమని సూచన
- ఉన్నత స్థితికి చేరిన కుటుంబాలపై ఆందోళన
- తరతరాలకు రిజర్వేషన్లు కొనసాగడంపై అభ్యంతరం
- సామాజిక, ఆర్థిక సాధికారత తర్వాత పునఃపరిశీలన అవసరం
- క్రీమీ లేయర్ మినహాయింపులపై పిటిషన్ విచారణ
- జస్టిస్ నాగరత్న కీలక పరిశీలనలు



ధాన్యం కొనుగోలులో
## నిర్లక్ష్యం

10

- టీఆర్ఎస్ అధినేత్రి కవిత ధర్నా
- సచివాలయం ఎదుట వరి ధాన్యం పోసి నిరసన
- రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ



## భారత సరిహద్దుల్లో ఇక 'స్మార్ట్' నిఘా

- బీ- పాక్, బంగ్లాదేశ్ బార్డర్ల వద్ద పటిష్ట భద్రత
- వచ్చే ఏడాది నుంచే 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టు ప్రారంభం
- 6,000 కిలోమీటర్ల సరిహద్దు పొడవునా సాంకేతిక కోట

2

## రాయలసీమను 'రతనాల సీమ'గా మారుస్తాం

2

- సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్
- రాయలసీమ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా

## సీఎం చంద్రబాబు, లోకేష్ సింగపూర్ టూర్?

- జూన్ 13 నుంచి 16 వరకు సింగపూర్ పర్యటన
- సీఎంతో పాటు మంత్రి లోకేష్ విదేశీ టూర్
- సింగపూర్ టూర్‌కు ప్రభుత్వం జీవో జారీ
- పెట్టుబడుల ఆకర్షణే పర్యటన లక్ష్యమనే వాదనలు

2






## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు భాగస్వాములు కావాలి

2

# బీసీల జోలికి వస్తే 'బిగ్ టీవీ' బద్ధలైతది, ఖబ్దదార్ : మేకపోతుల నరేందర్ గౌడ్ తీవ్ర హెచ్చరిక!

హైదరాబాద్ వెలుతురు మే 22: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారిపై కొన్ని మీడియా సంస్థలు, ముఖ్యంగా బిగ్ టీవీ కావాలనే కుట్రపూరితంగా చేస్తున్న అసత్య ప్రచారాలపై తెలంగాణ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మేకపోతుల నరేందర్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. పీసీసీ చీఫ్‌ను లక్ష్యంగా చేసుకుని చానల్ ప్రసారం చేసిన కల్పిత కథనాలపై బిగ్ టీవీ మేనేజ్‌మెంట్‌కు ఆయన పాయింట్‌బైపాయింట్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.



**శ్రీ మేకపోతుల నరేందర్ గౌడ్ విడుదల చేసిన అధికారిక ప్రకటన సారాంశం:**

*బీసీ నాయకత్వంపై కుట్రలు చేస్తే సహించేది లేదు!*

> "సాధారణ కార్యకర్త స్థాయి నుండి, ఎన్నో పోరాటాలు చేసి శుక్రవారం రోజున పీసీసీ అధ్యక్షుడిగా ఎదిగిన బీసీ ముద్దుబిడ్డ మహేష్ కుమార్ గౌడ్ గారిపై బిగ్ టీవీ మేనేజ్‌మెంట్ పనిగట్టుకొని బురద చల్లడం వెనుక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉంది. ఒక బీసీ నాయకుడు ఉన్నత స్థానంలో ఉండటం ఓర్వలేకనే ఇలాంటి పచ్చకామెర్ల కథనాలు అల్లుతున్నారు.

***గుర్తుపెట్టుకోండి... బీసీల జోలికి వస్తే బిగ్ టీవీ బద్దలవుతాది!***

మా నాయకుడి జోలికి వస్తే తెలంగాణవ్యాప్తంగా ఉన్న బీసీ సమాజం చూస్తూ ఊరుకోదు."

***వాస్తవాలు ఇవే.. బిగ్ టీవీ మేనేజ్‌మెంట్‌కు సూటి ప్రశ్నలు:***

*** *అందరికీ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు:***

మహేష్ కుమార్ గౌడ్ గారు పదవి దక్కిన నాటి నుండి గాంధీ భవన్‌లో ప్రతి సామాన్య కార్యకర్తకు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో అహర్నిశలూ శ్రమిస్తున్నారు.

ఆయనపై విదేశీ విహారాలంటూ అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు.

***ఎమ్మెల్యేల సిఫార్సుల మేరకే పదవులు - పారదర్శక నియమకాలు:***

పార్టీలో నామినేటెడ్ పోస్టులు, ఇతర పదవుల భర్తీ అత్యంత పారదర్శకంగా జరుగుతోంది.

*స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సిఫార్సులు, జిల్లాల ముఖ్య నాయకుల అభిప్రాయాల మేరకే*

రాత్రింబవళ్లు కష్టపడిన కార్యకర్తలకు పదవులు దక్కుతున్నాయి. ఇందులో ఎలాంటి పక్షపాతం లేదు. అందరినీ సమన్వయం చేసుకుంటూ, హైకమాండ్ (ఏఐసీసీ) పూర్తి విశ్వాసంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

***బిగ్ టీవీ మేనేజ్‌మెంట్‌కు స్ట్రాంగ్ వార్నింగ్!***

బీసీ సంక్షేమ సంఘం తరపున బిగ్ టీవీ యాజమాన్యానికి ఇదే మా చివరి హెచ్చరిక. మీ రేటింగుల కోసమో, ఎవరిదో పొలిటికల్ సుపారీ తీసుకుని బీసీ నాయకులపై ఇలాంటి వ్యక్తిత్వ హననానికి (Character Assassination) పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయి.

వెంటనే మీ అసత్య కథనాలను వెనక్కి తీసుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో బిగ్ టీవీ ఆఫీస్ ముట్టడితో పాటు, రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఆగ్రహాన్ని మరియు చట్టపరమైన న్యాయ పోరాటాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని శ్రీ మేకపోతుల నరేందర్ గౌడ్ హెచ్చరించారు.

# 'కాక్రోచ్ జనతా పార్టీ' వెనుక విదేశీ కుట్ర?

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రత్యేకంగా జెన్‌జీ యువత సోషల్ మీడియా వేదికగా ఈ ఉద్యమానికి భారీ మద్దతు తెలపడం కేంద్ర సంస్థల్లో ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది.

**సీజేఐ వ్యాఖ్యలతో మొదలైన వివాదం**

ఇటీవల న్యాయవ్యవస్థపై ఆర్టీఐ కార్యకర్తల వైఖరిని తప్పుబడుతూ సూర్యకాంత్ ఘాటుగా స్పందించారు. ఆర్టీఐ యాక్టివిస్టులను "బొద్దింకల"తో పోల్చిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. ఈ వ్యాఖ్యలకు నిరసనగా 'కాక్రోచ్ జనతా పార్టీ' పేరుతో వ్యంగ్యాత్మక డిజిటల్ ఉద్యమం ప్రారంభమైంది. సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు కేవలం ఐదు రోజుల్లోనే 1.5 కోట్లకు పైగా ఫాలోవర్లు రావడం సంచలనంగా మారింది. అధికార పార్టీ సోషల్ మీడియా ఫాలోయింగ్‌ను కూడా ఇది అధిగమించిందనే ప్రచారం వైరల్ అయింది. ఇంత తక్కువ సమయంలో ఈ స్థాయి డిజిటల్ వ్యాప్తి సాధారణం కాదని భద్రతా సంస్థలు భావిస్తున్నాయి.

**ఏఐ సాంగ్స్, పోస్టులపై అనుమానాలు**

ఒకే తరహా హ్యాష్‌ట్యాగ్‌లు, ఏఐ ఆధారిత పాటలు, సమన్వయంతో పోస్టులు వైరల్ కావడంపై ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. సోషల్ మీడియా ట్రెండింగ్‌ను కృత్రిమంగా పెంచేందుకు ప్రత్యేక ఐటీ నెట్‌వర్క్‌లు పని చేసి ఉండొచ్చనే కోణంలో దర్యాప్తు సాగుతున్నట్లు సమాచారం. సీజేపీ కార్యకలాపాల వెనుక విదేశీ మద్దతు ఉన్న డిజిటల్ నెట్‌వర్క్‌లు లేదా "డీప్ స్టేట్ ఐటీ సెల్స్" ప్రమేయం ఉందేమోనని కేంద్ర నిఘా సంస్థలు పరిశీలిస్తున్నాయి. దేశ భద్రత, సామాజిక స్థిరత్వాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందనే అనుమానంతో సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఎక్స్ ఖాతాపై కేంద్ర చర్యలు**

భద్రతా కారణాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో సీజేపీ అధికారిక ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపివేశారు. ఈ చర్యతో సోషల్ మీడియాలో మరింత చర్చ మొదలైంది. అయితే ఖాతా నిలిపివేసిన కొద్ది గంటల్లోనే మరో పేరుతో కొత్త ఖాతాలు వెలుగులోకి రావడం గమనార్హం. సీజేపీపై కేంద్ర చర్యలను ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి.

# 24 రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్

ఢిల్లీ వెలుతురు మే 22:

జూన్, జులై నెలల్లో దేశవ్యాప్తంగా 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక షెడ్యూల్‌ను విడుదల చేసింది. పది రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు జూన్ 18న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఈ ఎన్నికల ప్రక్రియ జూన్ 1న అధికారిక నోటిఫికేషన్‌తో ప్రారంభం కానుంది.

**నామినేషన్లకు కీలక తేదీలు ఖరారు**

ఈసీ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికల దశలవారీ ప్రక్రియ ఇలా కొనసాగనుంది:

జూన్ 1న నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. జూన్ 8 వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంటుంది. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. జూన్ 11 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. ఈ దశలన్నీ పూర్తయ్యాక జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నారు.

**పోలింగ్ రోజే లెక్కింపు ప్రక్రియ ప్రారంభం**

జూన్ 18న పోలింగ్ ముగిసిన వెంటనే సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఈసీ తెలిపింది. అదే రోజే ఫలితాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ 20లోపు పూర్తిచేయాలని ఈసీ షెడ్యూల్‌లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలకు కూడా జూన్ 18న ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీష్‌ల పదవీకాలం జూన్ 26న ముగియనుంది. వీరి స్థానాలను భర్తీ చేయడానికి ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి.

**రాజకీయంగా కీలక పరిణామం**

రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో రాష్ట్రాల రాజకీయ సమీకరణాలు మళ్లీ వేడెక్కనున్నాయి. ముఖ్యంగా సంఖ్యాబలం ఆధారంగా అభ్యర్థుల ఎంపిక, పార్టీ వ్యూహాలు కీలకంగా మారనున్నాయి. ఏపీలో నాలుగు స్థానాలపై ప్రధాన పార్టీల మధ్య పోటీ వ్యూహాలు త్వరలో స్పష్టమయ్యే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ ఖరారవడంతో రాజకీయ వర్గాల్లో చురుకుదనం పెరిగింది. జూన్ 18న జరిగే పోలింగ్ ఫలితాలు పలు రాష్ట్రాల రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయనున్నాయి.

# 'ఐఏఎస్‌ల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమేనా?'

ఢిల్లీ వెలుతురు మే 22:

రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లో ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు కూడా రిజర్వేషన్ ప్రయోజనాలు కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. క్రీమీ లేయర్‌కు సంబంధించిన మినహాయింపులపై దాఖలైన పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉన్న పిల్లలకు కూడా రిజర్వేషన్ల అవసరం ఏమిటని ప్రశ్నించారు. "తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్‌లు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నారు. అలాంటి వ్యక్తులను మినహాయిస్తూ ఇప్పటికే ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. అయితే మీరు ఆ మినహాయింపులనే ప్రశ్నిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు.

**సమతుల్యత అవసరమని సూచన**

రిజర్వేషన్ల అమలులో సమతుల్యత అత్యంత అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఒక కుటుంబం సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన తర్వాత కూడా తరతరాలకు అదే ప్రయోజనాలు కొనసాగడం సరైన పద్ధతి కాదని సూచించింది. "ఇలాగే కొనసాగితే రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేము" అని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొంది సమాజంలో ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు మళ్లీ తమ పిల్లలకు కూడా అదే రిజర్వేషన్ ప్రయోజనాలు కోరడంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. తల్లిదండ్రులు ఉన్నత స్థాయికి చేరిన తర్వాత పిల్లల సామాజిక, ఆర్థిక పరిస్థితులు కూడా మారుతాయని కోర్టు అభిప్రాయపడింది.

**క్రీమీ లేయర్ మినహాయింపులపై విచారణ**

వెనుకబడిన తరగతుల్లో సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన వర్గాలకు సంబంధించిన క్రీమీ లేయర్ నిబంధనలపై ఈ పిటిషన్ దాఖలైంది. ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న మినహాయింపులను సవాల్ చేస్తూ పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా కోర్టు రిజర్వేషన్ల అసలు ఉద్దేశం సామాజిక న్యాయం సాధించడమేనని గుర్తుచేసింది. రిజర్వేషన్ల ద్వారా ఇప్పటికే సామాజిక, ఆర్థిక సాధికారత పొందిన కుటుంబాలు తమ తర్వాతి తరానికి కూడా అదే ప్రయోజనాలు అవసరమా అనే విషయాన్ని పునః పరిశీలించుకోవాలని కోర్టు సూచించింది. రిజర్వేషన్లు నిజంగా అవసరమైన వర్గాలకు చేరాలంటే వ్యవస్థలో సమతుల్యత తప్పనిసరి అని అభిప్రాయపడింది.

**దేశవ్యాప్తంగా చర్చకు దారి**

సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రిజర్వేషన్లపై కొత్త చర్చకు దారి తీసే అవకాశముంది. ముఖ్యంగా క్రీమీ లేయర్ నిర్వచనం, తరతరాల రిజర్వేషన్ల అంశం, ప్రయోజనాల పరిమితిపై మళ్లీ చర్చ ప్రారంభమయ్యే అవకాశం కనిపిస్తోంది. రిజర్వేషన్ల వ్యవస్థలో సమతుల్యత అవసరమని సుప్రీంకోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ముఖ్యంగా క్రీమీ లేయర్‌కు చెందిన ఉన్నత స్థితి కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్లు కొనసాగింపుపై కోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలు భవిష్యత్తులో విధానపరమైన చర్చలకు దారి తీసే అవకాశముంది.

# నిమ్స్ రికార్డు రేవంత్ అభినందనలు

**(మొదటి పేజీ తరువాయి)**

విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వ వైద్య రంగానికి గుర్తింపు తీసుకొచ్చారని ప్రశంసించారు. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు, సాంకేతిక పరిజ్ఞానం సమన్వయంతో నిమ్స్ ఈ స్థాయికి చేరుకుందని సీఎం పేర్కొన్నారు.

**దక్షిణ భారతంలో నిమ్స్‌కు తొలి స్థానం**

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల విషయంలో దక్షిణ భారతదేశంలో నిమ్స్ మొదటి స్థానంలో నిలవడం విశేషం. ప్రభుత్వ ఆసుపత్రుల విభాగంలో ఇది అత్యంత కీలక విజయంగా వైద్య వర్గాలు అభివర్ణిస్తున్నాయి. దేశవ్యాప్తంగా గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ తొలి స్థానంలో ఉండగా, లూధియానాలోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత మూడో స్థానంలో నిమ్స్ నిలిచి తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.

**పేదలకు వరంగా ఆరోగ్యశ్రీ**

2 వేల కిడ్నీ మార్పిడుల్లో 1,900 మంది రోగులు అంటే దాదాపు 95 శాతం మంది రాజీవ్ ఆరోగ్య శ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా చికిత్స పొందడం ప్రత్యేకతగా నిలిచింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకాలు ప్రాణాధారంగా మారాయని వైద్యులు చెబుతున్నారు. భారీ ఖర్చుతో కూడుకున్న కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను ఉచితంగా అందించడం వల్ల పేదలకు నిమ్స్ ఆశాకిరణంగా మారింది.

**మూడు సంవత్సరాల్లో 500 మార్పిడులు**

2023 జనవరి నుంచి గత మూడు సంవత్సరాల నాలుగు నెలల వ్యవధిలోనే నిమ్స్‌లో 500 కిడ్నీ మార్పిడులు జరగడం మరో విశేషం. ఇది వైద్య సేవల విస్తరణ, రోగుల విశ్వాసం, సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనంగా భావిస్తున్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు భాగస్వాములు కావాలి

హైదరాబాద్ వెలుతురు మే 22:

శుక్రవారం రోజున ప్రజాభవన్‌లో నిర్వహించిన 49వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (SLBC) త్రైమాసిక సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సంస్థల ప్రతినిధులు, నాబార్డ్ అధికారులు, సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 202526 ఆర్థిక సంవత్సరాంతానికి మొత్తం డిపాజిట్లు సుమారు రూ.9.43 లక్షల కోట్లకు, మొత్తం అడ్వాన్సులు రూ.12.33 లక్షల కోట్లకు చేరాయని, రాష్ట్ర క్రెడిట్‌డిపాజిట్ నిష్పత్తి 130.78 శాతంగా నమోదై జాతీయ సగటును మించి ఉందని మంత్రి తెలిపారు. ప్రధాన రంగ రుణాలు రూ.4.09 లక్షల కోట్లు, వ్యవసాయ రుణాలు రూ.1.87 లక్షల కోట్లకు చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. వ్యవసాయ రుణాల లక్ష్య సాధన 102 శాతం నమోదు కావడం అభినందనీయమని అన్నారు. 202526 ఆర్థిక సంవత్సరంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరి, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంలో 84.34 శాతం సాధించిందని, మొత్తం వ్యవసాయ, అనుబంధ రంగాలు, మౌలిక వసతుల కింద రూ.1,68,401 కోట్ల రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం లక్ష్య సాధన నమోదు కావడం రాష్ట్ర బ్యాంకింగ్ వ్యవస్థ పురోగతిని సూచిస్తోందని తెలిపారు. కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, TGCAB వంటి బ్యాంకులు లక్ష్యాలను మించి రుణాల పంపిణీ చేయగా, మరికొన్ని బ్యాంకులు తమ పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఇప్పటికీ వ్యవసాయ రుణాలలో అధిక భాగం స్వల్పకాలిక పంట రుణాలకే పరిమితమవడం ఆందోళన కలిగించే విషయమని మంత్రి పేర్కొన్నారు.

# వరి కొయ్యకాలు తగులబెట్టవద్దు – రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

హైదరాబాద్ వెలుతురు మే 22:

వరి కోతల అనంతరం వరి, మొక్కజొన్న కొయ్యకాలకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి, రైతుల ఆస్తులకు తీవ్ర నష్టం జరుగుతోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న గురువారం హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం గుంటూరుపల్లెలో వరి కొయ్యకాలకు నిప్పు పెట్టడంతో గాలికి మంటలు వ్యాపించి గడ్డి కట్టలతో వెళ్తున్న ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమైన ఘటన దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. అలాగే రవాణా శాఖ బీట్ రిపోర్టర్ వెంకన్న గారి తండ్రి నూనె ముంతల సత్తయ్య గారు వరి కొయ్యలకు నిప్పు పెట్టే సమయంలో మంటలు చెలరేగి పొగ కారణంగా ఊపిరాడక మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు మరెవరికీ జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. వరి కొయ్యకాలు తగులబెట్టడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నాశనం అవుతాయని, గాలి కాలుష్యం పెరిగి ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా పక్క పొలాలు, చెట్లు, విద్యుత్ లైన్లకు అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు వరి పరకను ట్రాక్టర్ ద్వారా నేలలో కలపడం, పశువుల మేతగా వినియోగించడం, కంపోస్ట్ లేదా సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించడం, మష్రూమ్ పెంపకానికి వినియోగించడం, బేలర్ యంత్రాల ద్వారా సేకరించి విక్రయించడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ కూడా పరక కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను ప్రోత్సహిస్తోందని, రైతులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రమాదాలను నివారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు కోరారు.

# రాయలసీమను 'రతనాల సీమ'గా మారుస్తాం

అమరావతి వెలుతురు మే 22:

రాయలసీమను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి "రతనాల సీమ"గా మార్చడమే తమ ప్రభుత్వ అజెండా అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కడప జిల్లా టి.కోడూరు సమీపంలో సోలార్ పవర్ ప్లాంట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్ కూడా పాల్గొన్నారు. సోలార్ ప్లాంట్ల ప్రారంభోత్సవ వేదికగా మాట్లాడిన లోకేశ్, రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పెంపు, పరిశ్రమల ఆకర్షణ, ఉపాధి అవకాశాల సృష్టి వంటి అంశాలపై ప్రభుత్వ దృష్టిని వివరించారు. ప్రత్యేకించి రాయలసీమ ప్రాంతం ఇకపై పెట్టుబడులకు కేంద్రంగా మారబోతుందని ఆయన స్పష్టం చేశారు.

**రైతుల త్యాగాలతోనే ప్రాజెక్టులు సాధ్యం**

సోలార్ ప్రాజెక్టు వేగంగా పూర్తవడంపై స్పందించిన మంత్రి, కేవలం 11 నెలల కాలంలో ప్రాజెక్టు సాధ్యమవడం వెనుక రైతుల త్యాగాలు, సహకారం ఉన్నాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతమవుతాయని ఆయన పేర్కొన్నారు. జమ్మలమడుగు ప్రాంతం ఇప్పుడు రాష్ట్రం మొత్తం దృష్టిని ఆకర్షిస్తోందని వ్యాఖ్యానించిన ఆయన, ఈ ప్రాంతానికి రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. రాయలసీమను పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.

**ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రధాన బ్రాండ్**

ఉపాధి కల్పన తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అదే తమ "బ్రాండ్" అని లోకేశ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వాలపై పరోక్ష విమర్శలు చేస్తూ, పరిశ్రమలను తరిమివేసే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. "విధ్వంసం చేయడం నిమిషం పని, కానీ నిర్మించడం ఎంతో కష్టం" అని వ్యాఖ్యానిస్తూ అభివృద్ధి ప్రక్రియకు సమయం, స్థిరత్వం అవసరమని వివరించారు.

విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతాలు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయని చెప్పారు.

**తిరుపతికి భారీ పెట్టుబడులు**

తిరుపతి ప్రాంతానికి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ తయారీ సంస్థలు రానున్నాయని లోకేశ్ వెల్లడించారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కీలక మలుపు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సీఎం చంద్రబాబు, లోకేష్ సింగపూర్ టూర్?

అమరావతి వెలుతురు మే 22:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చే నెలలో సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 13 నుంచి 16 వరకు ఈ విదేశీ పర్యటన కొనసాగనున్నట్లు అధికార వర్గాల సమాచారం. సీఎం వెంట మంత్రి నారా లోకేశ్ కూడా ఈ టూర్‌లో పాల్గొననున్నారు. ఈ పర్యటనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారిక జీవో జారీ చేసినట్లు సమాచారం. దీంతో ఈ టూర్ రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

**కేబినెట్ నిర్ణయంపై కొత్త చర్చ**

ఇటీవల రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది పాటు మంత్రులు, ఉన్నతాధికారులు అవసరం లేని విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, పరిపాలనా అవసరాలు, ప్రభుత్వ వ్యయ నియంత్రణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో వివరించారు. అయితే పెట్టుబడులు ఆకర్షించేందుకు తప్పని పరిస్థితుల్లో ఇద్దరు కీలక నేతుల సింగపూర్ టూర్ వెళ్లబోతున్నట్టు సమాచారం.

# నేడు యాదాద్రికి సీఎం రేవంత్

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు శంకర విజయేంద్ర సరస్వతి ఇప్పటికే యాదాద్రికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, వేదపండితులు ఘన స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆయన ఈరోజే యాదాద్రి చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కంచి కామకోటి పీఠాధిపతి రాకతో యాదాద్రిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. రేపటి కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**భద్రతా ఏర్పాట్లు పూర్తి**

సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకలు, ప్రత్యేక భద్రతా చర్యలపై అధికారులు దృష్టి పెట్టారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. యాదాద్రిని తిరుమల తరహా ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఆలయ పునర్నిర్మాణంతో దేశవ్యాప్తంగా యాదాద్రికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇప్పుడు కొత్త అభివృద్ధి పనులతో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం

# భారత్ సైప్రస్ సరికొత్త మైత్రి

**(మొదటి పేజీ తరువాయి)**

ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా (మే 20 నుంచి) భారతదేశంలో అధికారిక పర్యటనలో ఉన్న సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, శుక్రవారం దిల్లీలోని ప్రసిద్ధ 'హైదరాబాద్ హౌస్'లో ప్రధాని నరేంద్ర మోదీతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఇరుదేశాల ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ ద్వైపాక్షిక చర్చల అనంతరం, ప్రధాని మోదీ మరియు అధ్యక్షుడు నికోస్ సంయుక్తంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరుదేశాల ఆర్థిక, రక్షణ, సాంకేతిక రంగాల బలోపేతానికి తీసుకున్న పలు కీలక నిర్ణయాలను వారు వెల్లడించారు. గత పదేళ్ల కాలంలో భారతదేశంలోకి సైప్రస్ దేశం నుంచి వస్తున్న పెట్టుబడులు దాదాపు రెండు రెట్లు పెరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇది ఇరుదేశాల వ్యాపార వర్గాల మధ్య మరియు ప్రభుత్వాల మధ్య ఉన్న పరస్పర నమ్మకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇటీవల భారతదేశానికి, యూరోపియన్ యూనియన్ (ఈయూ)కు మధ్య కుదిరిన చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రాబోయే రోజుల్లో భారత్‌సైప్రస్ వాణిజ్యానికి ఒక పెద్ద మైలురాయిగా మారబోతోందని అభిప్రాయపడ్డారు. ఈ సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకుని, రాబోయే ఐదేళ్ల కాలంలో ఇరుదేశాల మధ్య ఉన్న పెట్టుబడులను మరోమారు రెట్టింపు చేయాలనే బలమైన ఆర్థిక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ప్రధాని స్పష్టం చేశారు.

# భారత సరిహద్దుల్లో ఇక 'స్మార్ట్' నిఘా

ఢిల్లీ వెలుతురు మే 22:

భారతదేశ రక్షణ వ్యవస్థలో సరిహద్దు భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాలతో మనకు ఉన్న సుమారు 6,000 కిలోమీటర్ల పొడవైన అంతర్జాతీయ సరిహద్దును పూర్తిస్థాయిలో సురక్షితంగా మార్చాలని కేంద్రం నిర్ణయించింది. సరిహద్దు ప్రాంతాలలో జనాభా స్వరూపాన్ని మార్చడానికి పొరుగు దేశాల నుంచి జరిగే కుట్రలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు వచ్చే ఏడాది నుంచి సరికొత్త 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టును తీసుకురానున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. దిల్లీలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్‌ఎఫ్) నిర్వహించిన వార్షిక 'రుస్తమ్జీ మెమోరియల్' సమావేశంలో పాల్గొన్న ఆయన, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారికంగా వెల్లడించారు. దేశంలోకి జరిగే అక్రమ చొరబాట్లపై కేంద్ర ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' (సహించేదే లేదు) విధానంతో ముందుకు సాగుతోందని, దేశంలోకి అక్రమంగా అడుగుపెట్టిన ప్రతి ఒక్కరినీ వెనక్కి పంపడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి ఎప్పుడూ చొరబాట్లు, అక్రమ రవాణా వంటి పెద్ద సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు కేంద్ర హోం శాఖ ఈ సరికొత్త వ్యూహాన్ని రచించింది. రెండు దేశాలతో ఉన్న సుమారు 6,000 కిలోమీటర్ల సరిహద్దు పొడవునా అత్యాధునిక సాంకేతికతతో కూడిన రక్షణ వలయాన్ని నిర్మించనున్నారు.

# ప్రభుత్వ స్కూల్ 10th టాపర్లకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సర్ప్రైజ్ గిఫ్ట్ - ఫ్లైట్ జర్నీ

- మంచి మార్కులు తెచ్చుకుంటే సర్ప్రైజ్ గిఫ్ట్ ఇస్తానని గతంలో స్కూల్ విద్యార్థులకు మాటిచ్చిన మంత్రి
- ఇచ్చిన మాట మేరకు 10th లో ప్రతిభ చూపిన ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు "విమాన ప్రయాణం" గిఫ్ట్ ఇచ్చిన మంత్రి
- రెండు రోజుల వైజాగ్ ట్రిప్..బీచ్,అరకు వ్యాలీ,3స్టార్ హోటల్లో బస
- మంత్రి సర్ప్రైజ్ గిఫ్ట్ పట్ల అమితానందం వ్యక్తం చేసిన విద్యార్థిని, విద్యార్థులు
- ఎప్పుడు ఫ్లైట్ ఎక్కుతామో అని అనుకునేవాళ్లం..కానీ మంత్రి కోమటి రెడ్డి సర్ సర్ప్రైజ్ గిఫ్ట్ వల్ల ఇప్పుడు ఫ్లైట్ ఎక్కుతున్నామని మంత్రికి థ్యాంక్స్ చెప్పిన విద్యార్థులు
- చదువుతోనే మనిషికి విలువ... పేదరికం పోవాలంటే చదువొక్కటే మార్గం - మంత్రి కోమటి రెడ్డి
- ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు.. మీలాంటి వారిని ప్రోత్సహిస్తా. ఉన్నత చదువుల ఖర్చులు భరిస్తా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నది
- మీ ఆలోచన మంచి ఉద్యోగం వరకే పరిమితం కాకూడదు...ఉద్యోగాల సృష్టి కర్తలు కావాలి..మీరే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి
- ఫ్లైట్ ట్రిప్ ఎంజాయ్ చేయండి..ఉన్నత ఆలోచనల వైపు అడుగులు వేయండి
- అందరికీ నా శుభాకాంక్షలు.. శుభాశీస్సులు.. హ్యాపీ జర్నీ
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు మే 22:

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు గతంలో పర్యటించినప్పుడు తిప్పర్తి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఆ సందర్భంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ..మంచి టాప్ మార్కులు సాధించిన వారికి సర్ప్రైజ్ గిఫ్ట్ ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు.




ఇచ్చిన మాట మేరకు తిప్పర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 10th లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మంత్రి శుక్రవారం నాడు హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో బహుమతులు అందజేశారు.

వారి భవిష్యత్ ఆలోచనలు,ఉన్నత చదువులు లాంటి అంశాలపై గంటన్నరకు పైగా వారితో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ఉన్నత విద్యకు భరోసాగా ఉంటానని విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు.

అంతే కాకుండా వారికి సర్ప్రైజ్ గిఫ్ట్ కింద "విమాన ప్రయాణం" వైజాగ్,అరకు వ్యాలీ ట్రిప్ ఏర్పాటు చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు. అందుకు సంబంధించిన ఫ్లైట్ టికెట్స్ వారికి అందజేశారు.

శనివారం ఉదయం 8 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి 14మంది విద్యార్థిని,విద్యార్థుల బృందం విశాఖ పట్నం వెళ్లనున్నారు. వారికి అక్కడ త్రి స్టార్ హోటల్లో బస ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా టీచర్,తన వ్యక్తిగత సిబ్బందిని మంత్రి వారి వెంట పంపుతున్నారు.

చదువుతోనే మనిషికి విలువ...పేదరికం పోవాలంటే చదువొక్కటే మార్గమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు అని, అట్లాంటి వారిని ప్రోత్సహిస్తా...ఉన్నత చదువుల ఖర్చులు భరిస్తా అని మంత్రి అన్నారు. నల్లగొండలో ఎంతో ఉన్నత లక్ష్యంతో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో నిర్మించిన కోమటి రెడ్డి ప్రతీక్ బొట్టుగూడ ప్రభుత్వ హై స్కూల్ లో అడ్మిషన్ల కోసం క్యూ కట్టారని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నదనీ, విద్య కోసం 22వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని,తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి వాటి వల్లభవిష్యత్ లో పేద విద్యార్థులకు భరోసాగా ఉంటుందని అన్నారు.

"విద్యార్థుల ఆలోచన మంచి ఉద్యోగం వరకే పరిమితం కాకూడదు...ఉద్యోగాల సృష్టి కర్తలు కావాలి..మీరే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి" వారికి హితబోధ చేశారు. స్టార్ట్ అప్ కంపెనీలు స్థాపించి ఎదిగిన వారి గురించి వివరించి,అట్లాంటి వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుందని తెలిపారు.

మేము ఆకాశం వైపు చూస్తూ విమానం ఎప్పుడు ఎక్కుతామో అని అనుకునేవాళ్లమని,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సర్ సర్ప్రైజ్ గిఫ్ట్ కింద ఫ్లైట్ జర్నీ ఏర్పాటు చేయడం తమ జీవితంలో మరిచి పోలేని జ్ఞాపకం అని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ఫ్లైట్ ట్రిప్ ఎంజాయ్ చేయండి..ఉన్నత ఆలోచనల వైపు అడుగులు వేయండి. అందరికీ నా శుభాకాంక్షలు.. శుభాశీస్సులు.. హ్యాపీ జర్నీ అంటూ మంత్రి వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

- **మొత్తం 14మంది విద్యార్థిని, విద్యార్థులు:**

**ZPHS తిప్పర్తి:**

1. బుర్రి శ్రీనిధి 579/600
2. సింగం స్రవంతి 544

**KGBV**

1.J.వర్షిత 568
2.S.మధు శ్రీ 556
3.P.ప్రణీత 543
4.T.వైశాలి 543
5.M.నందిని 541

**PM SRI ZPHS**

1.Y.శ్రీజ 565
2.V.చరణ్ 556
3.M.మానస 558
4.N.రంజిత 555

**TGMS(మోడల్ స్కూల్):**

1.శ్రావ్య 539

## పీఎంజీఎస్‌వై పనులకు తెలంగాణకు మరిన్ని అనుమతులు, నిధులు ఇవ్వాలి : మంత్రి సీతక్క

- రాష్ట్రాలపై 40 శాతం భారం వేయకుండా, గతంలో మాదిరిగా 100% నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించాలి
- ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ, వన్యప్రాణి చట్టాల వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయి
- ఆదివాసీల అభివృద్ధికి అడ్డుగా ఉన్న చట్టాలను సవరించాలి
- దక్షిణాది రాష్ట్రాల PMGSY ప్రాంతీయ సమావేశంలో మంత్రి సీతక్క విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రతినిధులు
- కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపిస్తామని వెల్లడి

హైదరాబాద్, వెలుతురు మే 22:

ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) కింద తెలంగాణకు మరిన్ని రహదారి పనులు మంజూరు చేయాలని,




ముఖ్యంగా ఆదివాసి గిరిజన మారుమూల ప్రాంతాల్లో రహదారి అనుసంధానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

హైదరాబాద్‌ల దక్షిణాది రాష్ట్రాల PMGSY ప్రాంతీయ సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొని రాష్ట్ర సమస్యలు, అవసరాలను కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి అతిథి సింగ్, ఎన్‌ఆర్‌ఐడీఏ డైరెక్టర్ జనరల్, దక్షిణాది రాష్ట్రాల అధికారులు, ENC లు, CE లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా PMGSY గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, మార్కెట్లకు రాకపోకలను మెరుగుపరిచిందన్నారు. ప్రస్తుతం ఈ పథకం మారుమూల గ్రామాలు, ఆదివాసి గిరిజన గూడెలను, మైదాన ప్రాంతాలతో అనుసంధానం చేస్తుంది అన్నారు.

అయితే గతంలో ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకానికి 100% నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించేదని, కానీ కేంద్ర ప్రభుత్వం నిబంధనలు మార్చి రాష్ట్రాలపై 40 శాతం భారం వేస్తోందని, ఆ విధానాన్ని పునఃసమీక్షించాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన, భౌగోళికంగా క్లిష్టమైన ప్రాంతాల రాష్ట్రాలకు ప్రత్యేక సడలింపులు అవసరమని తెలిపారు.

ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ ఆసిఫాబాద్ వంటి ఆదివాసి, గిరిజన ప్రాంతాల్లో అటవీ, వన్యప్రాణి చట్టాల కారణంగా రోడ్డు పనులకు అనుమతులు ఆలస్యమవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. గిరిజనాభివృద్ధి, గ్రామీణ రవాణా సౌకర్యాల దృష్ట్యా అటవీ, వన్యప్రాణి నిబంధనల్లో అనుకూల మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరారు.

ఇప్పటికే ఉన్న పాత రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్న ప్రాంతాల్లో పునర్నిర్మాణం, అప్‌గ్రేడేషన్ పనులకు కూడా అటవీ నిబంధనలు అడ్డంకిగా మారాయన, ఆయా పనులకు సులభంగా అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అటవీ సంరక్షణ చట్టాల్లో ఈ మధ్య తెచ్చిన మార్పులు ఆదివాసీల అభివృద్ధికి అటంకంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, నాణ్యమైన రోడ్ల నిర్మాణం, నిర్వహణలో ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తోందని మంత్రి తెలిపారు. గ్రామీణ రహదారుల నిర్వహణ కోసం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌ను రాష్ట్రం అమలు చేస్తోందన్నారు.

PMGSY4 కింద తెలంగాణలో ఇంకా అనేక ప్రాంతాలకు రోడ్డు అనుసంధానం అవసరమని, మార్కెట్లు, పాఠశాలలు, ఆస్పత్రులు, అభివృద్ధి కేంద్రాలకు గ్రామీణ ప్రజలు సులభంగా చేరుకునేలా మరిన్ని పనులు మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖను కోరారు.

మంత్రి చేసిన విజ్ఞప్తులపై కేంద్ర ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించిన అంశాలు, అభిప్రాయాలు, అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రెటరీ అతిథి సింగ్ తెలిపారు. అటవీ, వన్యప్రాణి చట్టాల కారణంగా ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర స్థాయిలో చర్చించి, పనుల వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక అనుమతుల మంజూరు అంశాన్ని కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## సీఎంను కలిసిన లంబాడ ప్రజాప్రతినిధులు

- సంత్ సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటు సహా కీలక విజ్ఞప్తులు
- లంబాడీల ఆధ్యాత్మిక గురువు పేరుతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్
- సీఎం ను కలిసిన ప్రజాప్రతినిధుల బృందం
- ఎంపీ బలరాం నాయక్ సహా పలువురు నేతలు పాల్గొనడం
- గిరిజన సంక్షేమానికి ప్రత్యేక విధానాల అవసరం అని ప్రతిపాదన
- వివిధ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశంలో పాల్గొని మద్దతు
- రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి గిరిజన సమస్యలను తీసుకెళ్లిన నేతల బృందం

హైదరాబాద్ వెలుతురు మే 22:

హైదరాబాద్‌లో సీఎంను కలిసిన లంబాడ ప్రజాప్రతినిధులు - సంత్ సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటు సహా కీలక విజ్ఞప్తులు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ను లంబాడ ప్రజాప్రతినిధుల బృందం జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించారు.

లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో "సంత్ సేవాలాల్ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని వారు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ఎస్టీ కమిషన్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయక్ , ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ , ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, అలాగే తెలంగాణ గిరిజన అభివృద్ధి ఆర్థిక సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమం, అభివృద్ధి, పరిపాలన పరమైన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజాప్రతినిధులు కోరారు.

## ఆకునూరి మురళి రాజీనామా

- విద్యా కమిషన్ చైర్మన్ పదవికి రిజైన్
- సీఎస్ రామకృష్ణారావుకు రాజీనామా లేఖ అందజేత
- తనకు అప్పగించిన బాధ్యత పూర్తయిందన్న ఆకునూరి
- విద్యా కమిషన్ చైర్మన్‌గా తన బాధ్యతలను ముగించుకున్నట్లు స్పష్టం
- పాఠశాల విద్యా వ్యవస్థపై సమగ్ర అధ్యయనం చేసిన కమిషన్ బృందం
- గ్రామీణ, పట్టణ విద్యా వ్యత్యాసాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కమిషన్
- రాజీనామా తర్వాత కొత్త చైర్మన్ నియామకంపై ప్రభుత్వం దృష్టి సారించే అవకాశం
- కమిషన్ నివేదికలు భవిష్యత్ విద్యా విధానానికి మార్గదర్శకంగా మారే సూచనలు

హైదరాబాద్ వెలుతురు మే 22:


తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్‌గా పని చేసిన ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా పూర్తి చేశానని, అందుకే పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామం రాష్ట్ర విద్యా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఆకునూరి మురళి విద్యా రంగంలో దీర్ఘకాల అనుభవం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. విద్యా విధానాల రూపకల్పన, పరిశోధనాత్మక అధ్యయనాలు, పాఠశాల విద్యా వ్యవస్థలో సంస్కరణలపై ఆయనకు ఉన్న అనుభవం నేపథ్యంలో ప్రభుత్వం ఆయనను విద్యా కమిషన్ చైర్మన్‌గా నియమించింది. విద్యా రంగంలో నాణ్యత పెంపు, విధానపరమైన సూచనలు ఇవ్వడం, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సమగ్రంగా విశ్లేషించడం వంటి బాధ్యతలను కమిషన్‌కు అప్పగించారు.

విద్యా కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆకునూరి మురళి వివిధ స్థాయిల్లో సమావేశాలు నిర్వహించారు. పాఠశాల విద్యా వ్యవస్థలోని లోపాలు, ఉపాధ్యాయుల సమస్యలు, విద్యార్థుల అభ్యాస స్థాయి, మౌలిక వసతుల పరిస్థితి వంటి అంశాలపై ఆయన కమిషన్ తరఫున సమీక్షలు చేపట్టారు. రాష్ట్రంలోని విద్యా రంగ స్థితిగతులపై సమగ్ర నివేదిక తయారు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు అధికారులు భావిస్తున్నారు.

రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపు కోసం అవసరమైన సూచనలు, సిఫార్సులను ప్రభుత్వానికి అందించడమే కమిషన్ ప్రధాన బాధ్యతగా ఉంది. ఈ క్రమంలో ఆకునూరి మురళి నేతృత్వంలో కమిషన్ అనేక అంశాలపై అధ్యయనం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న విద్యా వ్యత్యాసాలు, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, విద్యా వనరుల వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

తన రాజీనామా లేఖలో ఆయన "తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి చేశానని" పేర్కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా కమిషన్‌లు లేదా ప్రభుత్వ కమిటీలలో చైర్మన్‌లు నిర్దిష్ట కాలపరిమితి లేదా లక్ష్యాల ఆధారంగా నియమితులవుతారు. ఆ లక్ష్యాలు పూర్తయ్యాయని భావించినప్పుడు లేదా నివేదికలు సమర్పించిన తరువాత పదవి నుంచి తప్పుకోవడం పరిపాటిగా ఉంటుంది. అదే దిశలో ఆకునూరి మురళి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




విద్యా కమిషన్ వంటి సంస్థలు రాష్ట్రంలో విద్యా విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తాయి. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు సమగ్రంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి సూచనలు ఇవ్వడం వీటి ప్రధాన విధి. ఈ నేపథ్యంలో చైర్మన్ మార్పు లేదా రాజీనామా జరిగితే కమిషన్ భవిష్యత్ పని విధానంపై ప్రభావం పడే అవకాశం ఉందని విద్యా వర్గాలు భావిస్తున్నాయి. అయితే కమిషన్ కొనసాగింపు, తదుపరి చర్యలపై ప్రభుత్వ నిర్ణయం ఆధారపడి ఉంటుంది.

ఆకునూరి మురళి విద్యా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగి ఉండటంతో ఆయన కమిషన్ ద్వారా ఇచ్చిన సూచనలు, సిఫార్సులు కూడా ప్రాధాన్యం పొందినట్లు చెబుతున్నారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో నాణ్యత పెంపు, ఉపాధ్యాయ శిక్షణ, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలపై ఆయన దృష్టి సారించినట్లు సమాచారం. విద్యా రంగాన్ని ఆధునీకరించాల్సిన అవసరాన్ని ఆయన పలు సందర్భాల్లో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

రాజీనామా అనంతరం విద్యా కమిషన్ భవిష్యత్‌పై చర్చలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కొత్త చైర్మన్ నియామకం, కమిషన్ కొనసాగింపు విధానం, ఇప్పటికే సిద్ధమైన నివేదికల సమర్పణ వంటి అంశాలు ప్రభుత్వ స్థాయిలో నిర్ణయించాల్సి ఉంటుంది. సాధారణంగా ఇలాంటి కమిషన్‌లలో రూపొందించిన నివేదికలు రాష్ట్ర విద్యా విధానాల్లో మార్పులకు దారి తీసే అవకాశం ఉంటుంది.

విద్యా రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం, కమిషన్‌లు ఇచ్చే సిఫార్సులు అమలులోకి వస్తే పాఠశాల విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా బోధనా విధానాలు, పరీక్షా విధానాలు, పాఠ్యాంశాల రూపకల్పన వంటి అంశాల్లో కమిషన్ సూచనలు కీలకంగా మారుతాయి.

ఆకునూరి మురళి రాజీనామా నిర్ణయం వ్యక్తిగత కారణాల ఆధారంగా తీసుకున్నదా లేదా పూర్తిగా లక్ష్యాల సాధన నేపథ్యంలో తీసుకున్నదా అనే విషయంపై అధికారికంగా మరింత స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఆయన లేఖలో పేర్కొన్న ప్రకారం బాధ్యత పూర్తి చేసిన తర్వాతే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు స్పష్టం అవుతోంది.

మొత్తానికి తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళి తన బాధ్యత కాలాన్ని ముగించుకోవడంతో విద్యా వర్గాల్లో ఒక దశ ముగిసినట్లుగా భావిస్తున్నారు. ఆయన నేతృత్వంలో జరిగిన పనుల ఫలితాలు, సూచనలు భవిష్యత్‌లో రాష్ట్ర విద్యా విధానాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ...






- పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'
- నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'
- 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ వెలుతురు మే 22:

డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీడిఫైన్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ఫైనాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప్టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ఫైనాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ - ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగం తగ్గించండి

- కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక సూచన
- వేడి గాలులతో పెరిగిన విద్యుత్ వినియోగం..
- దేశంలో 270 గిగావాట్ల రికార్డు డిమాండ్
- తీవ్ర ఉష్ణోగ్రతలతో ప్రజల్లో పెరిగిన విద్యుత్ వినియోగం
- పగటిపూట ఏసీలు, కూలర్ల వినియోగం గణనీయంగా పెరిగిన పరిస్థితి
- మే 21న దేశంలో గరిష్ఠంగా 270.82 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదు
- వరుసగా నాలుగు రోజులు రికార్డులు బద్దలైనట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడి
- డిమాండ్ పెరిగినా సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని కేంద్రం స్పష్టీకరణ



మధ్యాహ్నం 2-4 గంటల మధ్య అత్యధిక వినియోగం నమోదవుతున్నట్లు వివరాలు
గ్రిడ్ నిర్వహణపై పెరిగిన ఒత్తిడిని సమర్థంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటన
విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు కేంద్రం సూచన
తీవ్ర ఉష్ణోగ్రతలే ప్రధాన కారణమని అధికారుల అంచనా
భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నట్లు సూచనలు

దేశంలో వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఎండలు మండిపోతుండటంతో ప్రజలు పగటి వేళల్లో బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. అనేక ప్రాంతాల్లో వేడి గాలులు వీస్తుండటంతో సాధారణ జీవనం కూడా ప్రభావితమవుతోంది. ఈ పరిస్థితుల్లో విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగి దేశవ్యాప్తంగా గరిష్ఠ స్థాయిలను తాకుతోంది. ముఖ్యంగా ఎయిర్ కండిషనర్లు, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం విపరీతంగా పెరగడంతో విద్యుత్ డిమాండ్ రికార్డులను బద్దలు కొడుతోంది.

ఈ నేపథ్యంలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. దేశంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని, ముఖ్యంగా పగటిపూట డిమాండ్ అత్యధిక స్థాయికి చేరుకుంటోందని పేర్కొంది. ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ఎక్కువగా కూలింగ్ ఉపకరణాలపై ఆధారపడుతుండటంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని అధికారులు తెలిపారు.

మే 21న దేశంలో పగటిపూట గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 270.82 గిగావాట్లకు చేరి చరిత్రలోనే అత్యధిక స్థాయిని నమోదు చేసింది. ఈ స్థాయి డిమాండ్ దేశ విద్యుత్ వ్యవస్థపై ఉన్న ఒత్తిడిని స్పష్టంగా చూపుతోందని కేంద్రం పేర్కొంది. అంతకుముందు కూడా వరుసగా నాలుగు రోజుల పాటు కొత్త రికార్డులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మే 18న డిమాండ్ 257.37 గిగావాట్లుగా ఉండగా, మే 19న అది 260.45 గిగావాట్లకు పెరిగింది. ఆ తర్వాత రోజు అంటే మే 20న 265.44 గిగావాట్లకు చేరి, చివరికి మే 21న 270.82 గిగావాట్లతో అత్యధిక స్థాయికి చేరుకుంది.

ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతుండటంతో అదే సమయంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సమయంలో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు అత్యధికంగా వినియోగంలో ఉండటంతో విద్యుత్ డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతోందని అధికారులు వివరించారు. దీంతో విద్యుత్ గ్రిడ్ నిర్వహణపై అదనపు ఒత్తిడి పడుతున్నప్పటికీ, వ్యవస్థను సమర్థంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిమాండ్ భారీగా పెరుగుతున్నప్పటికీ దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా పరిస్థితి ప్రస్తుతం అదుపులోనే ఉందని కేంద్రం స్పష్టం చేసింది. అవసరమైన అన్ని చర్యలు తీసుకుని సరఫరా లోపాలు లేకుండా చూడటానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించింది. వివిధ రాష్ట్రాల విద్యుత్ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ లోడ్ మేనేజ్‌మెంట్ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ పెరగడం సాధారణమే అయినప్పటికీ, ఈసారి నమోదవుతున్న గణాంకాలు గత రికార్డులను మించిపోతున్నాయని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. వాతావరణ మార్పులు, దీర్ఘకాలిక వేడి గాలుల ప్రభావం ఈ పరిస్థితికి ప్రధాన కారణమని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఏసీ వినియోగం గణనీయంగా పెరగడం కూడా డిమాండ్ పెరుగుదలకు కారణమవుతోంది.

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రజలకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అవసరం లేని సమయంలో విద్యుత్ ఉపకరణాలను వినియోగించకుండా ఉండాలని, ముఖ్యంగా పీక్ అవర్స్‌లో వినియోగాన్ని తగ్గించాలని కోరింది. చిన్నచిన్న జాగ్రత్తలతో గ్రిడ్‌పై ఒత్తిడిని తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. ఇలాంటి చర్యలు తీసుకుంటే విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత స్థిరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

మొత్తంగా చూస్తే, దేశంలో పెరుగుతున్న వేడి వాతావరణం విద్యుత్ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రికార్డు స్థాయిలో పెరుగుతున్న డిమాండ్ విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని పరీక్షిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతుండటం ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నారు. భవిష్యత్తులో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, విద్యుత్ వినియోగంపై సమతుల్యత అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# హైదరాబాద్ కు టెస్లా



- విద్యుత్ వాహనాల విక్రయ, సేవల కేంద్రం ఏర్పాటు దిశగా అడుగులు
- రాష్ట్ర ప్రభుత్వంతో కీలక భేటీ
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్ వెలుతురు మే 22:

హైదరాబాద్‌లో ప్రపంచ దిగ్గజ విద్యుత్ వాహనాల సంస్థ టెస్లా త్వరలో విక్రయ, సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది.

శుక్రవారం టెస్లా ఇండియా ప్రతినిధులు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి నగరంలో అమ్మకాలు ప్రారంభించేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణలో విద్యుత్ వాహనాలు, స్మార్ట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన ఆధునిక సాంకేతికతలతో బలమైన వాతావరణం ఏర్పడిందని తెలిపారు. సెమీకండక్టర్ డిజైన్, ఆటోమొబైల్ సాఫ్ట్‌వేర్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీప్ టెక్నాలజీ రంగాల్లో హైదరాబాద్ వేగంగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్, పబ్లిక్ పాలసీ, వ్యాపార అభివృద్ధి డైరెక్టర్ రజత్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటివరకు దేశంలో నాలుగు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసిన టెస్లా, తదుపరి కేంద్రంగా హైదరాబాద్‌ను ఎంపిక చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. టెస్లా కేవలం విద్యుత్ వాహనాల సంస్థ మాత్రమే కాదని, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, బ్యాటరీ టెక్నాలజీ, అధునాతన తయారీ రంగాల్లో కీలక ఆవిష్కరణలు చేసిన సంస్థగా గుర్తింపు పొందిందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లోని సెమీకండక్టర్ రంగ సంస్థలు ప్రపంచ స్థాయి ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధికి అవసరమైన చిప్స్, సెన్సార్ల తయారీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. దేశంలో ప్రస్తుతం విద్యుత్ వాహనాల వాటా సుమారు నాలుగు శాతం మాత్రమే ఉందని, ఈ రంగంలో భారీ అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌ను క్లీన్ టెక్నాలజీ, ఆధునిక మొబిలిటీకి ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉందని స్పష్టం చేశారు.

టెస్లా అనుబంధ పరిశ్రమల విస్తరణ అవకాశాలను కూడా పరిశీలించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సమావేశంలో ప్రభుత్వ ఐటి సలహాదారు సాయికృష్ణ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు నిఖిల్ చక్రవర్తి, రఘురామ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లాస్థాయి సమావేశం

- **విషపూరిత ఫార్మాసిటీకి స్వస్తి చెప్పాం ప్రపంచస్థాయి ఫ్యూచర్ సిటీకి నాంది ఫలికాం సంక్షేమ పథకాల అమలు బాధ్యత అధికారులదే**
- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం వెలుతురు మే 22:





రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కలెక్టర్



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడు తూ రంగారెడ్డి జిల్లా మనుగడను దెబ్బ తీసేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన విషపూరిత ఫా ర్మాసిటీని రద్దు చేసి ప్రపంచస్థాయిలో ఈప్రాంతాన్ని నిలబెట్టేలా ఫ్యూచర్ సిటీకి నాందీ పలికామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాల న ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరి గింది ఈసమావేశానికి శాసనమండలిలో చీఫ్ విప్ పట్నంమహేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం శాసనస భ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి రాజేంద్రనగర్ శేరిలింగంపల్లి చేవెళ్ల షాద్ నగర్ కల్వకుర్తి ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్ అరికెపూడి గాంధీ యాదయ్య ఈర్లపల్లి శంకర్ కసిరెడ్డి నారాయణరెడ్డి కార్పొరేషన్ల చై ర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి చల్లా నరసింహారెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు హాజరయ్యా రు99రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా చర్చించారు రై తు భరోసా రైతు బీమా ఇందిరమ్మ ఇళ్లు మహాలక్ష్మి గృహ జ్యోతిపెన్షన్లు తదితర పథకాల అమలు తీరును సమీక్షించా రువరి పంటకి కల్పిస్తున్న బోనస్ తో 1,464మంది రైతులకు ప్రయోజనం చే కూరినట్లు అధికారులు వివరించారు లక్షా 5వేల978 కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలుచేసి తమచేతికి ఇచ్చినా దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ ప థకాలను రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తోందని మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా అధికా రులు కృ షి చేయాలని ఆయన కోరారు అనంతరం పలువురు లబ్ధిదారులకు కలెక్టర్ ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులుపాల్గొన్నారు

# ప్రొద్దుటూరులోని 3వ వార్డులో సొంత నిధులతో నూతన డ్రైనేజీ నిర్మిస్తున్న అనిత రమేష్



- **వార్డు నెం. నటల అనిత రమేష్ తో కలిసి భూమి పూజ చేసిన సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా**

శంకర్పల్లి, మే 22 (వెలుతురు) :

శుక్రవారం పొద్దుటూరులోని 3వ వార్డులో ఆ వార్డు నెంబర్ నట్టల అనితరమేష్ ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణా కార్యక్రమం నిర్వహించగా, గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా,వార్డు నెంబర్లతో కలిసి భూమి పూజ చేశారు. 3వ వార్డులో ఏ సమస్య ఉన్న తన వంతు సహకారం అందిస్తూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అనిత రమేష్ అన్నారు. వార్డులో మౌలిక వస్తువుల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఇందుకు అందరి సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, ఎంకెపల్లి మాధవ్, బేగారి సింహం రాజు,కవేలి తిరుపతి రెడ్డి,కోటే ప్రశాంత్,గ్రామ పెద్దలు పట్నం మోహన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లారెడ్డి,కటికే శ్రీనివాస్, పులకండ్ల గోపాల్ రెడ్డి,కొలను శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బి కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన స్టేట్ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి.



కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి మే 22:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 296వ డివిజన్ దుండిగల్‌కు చెందిన కే. అశోక్ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న స్టేట్ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, బి కేర్ ఫౌండేషన్ ద్వారా ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, బి కేర్ ఫౌండేషన్ ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం మాత్రమే కాకుండా, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. ప్రజలకు మరియు పార్టీ కార్యకర్తలకు తమ ఫౌండేషన్ ద్వారా భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, దొంతి మహేష్, కృష్ణ యాదవ్ మరియు బి కేర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మంచాల మండలంలోని గ్రామాల ప్రజలు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- **కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేస్తుంది**
- **కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు ఎడ్మనరేందర్ రెడ్డి**

మంచాల వెలుతురు మే 22:



మంచాల మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు ఎడ్మనరేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచాల మండలంలోని గ్రామాలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి ఈనెల25వ తేదీ వరకు పెన్షన్ల కోసం దరఖాస్తు స్వీకరిస్తారు అని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రియతమ ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రం గారెడ్డి అన్నగారి సహకారంతో 22/05/26 నుండి 25/05/26 వరకు నిర్వహించే పెన్షన్ల అర్హులం దరికీ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు కలిసి ప్రతిఇంటికి వెళ్లి అర్హులైన పెన్షన్ దారుల వద్ద దరఖాస్తు తీసుకుని అలాగే వితంతువుల దగ్గరికి వెళ్లి వాళ్ల వద్ద కూడా దరఖాస్తు ఫామ్ తీసుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అర్హులైన వారందరి దగ్గర ఫామ్స్ తీసుకొని మన ఎంపీడీవో గారికి ఇవ్వాలి మన కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరుతుందో లేదో అని తెలుసుకోవడానికి 23/05/26 నుండి 25/05/26 వరకు లబ్ధిదా రుల ప్రతిఇంటికి వెళ్లి మన ప్రియతమ ఎమ్మెల్యే సహకారంతో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి పూర్తిస్థాయిలో వివరించాలి అనిఅన్నారు ప్రజలతో కలిసి మనం గ్రామాల్లో ఎలా ఉంటు న్నాము అధిష్ఠానానికి తెలిసేలా ప్రతీ కార్యకర్త నాయకుడు కష్టపడాలి అనిఅన్నారు ఎందుకంటే ప్రతిసంక్షేమ పథకాలు మన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నాం కాబట్టి ప్రతి లబ్ధిదారు నికి చేరుతుందో లేదో అని తెలుసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉన్నది అలాగే సంక్షేమ పథకాల కు అర్హులైన వారందరి దగ్గరదరఖాస్తు స్వీకరించి వారికి కూడా సంక్షేమ పథకాలు అమలు అయ్యే లా చూడాలి అన్నారు ఇందిరమ్మ ఏండ్లు రెండో విడత జూన్ 2వ తేదీ నుండి ప్రభుత్వం మంజూరు చేస్తుంది కాబట్టి ప్రతి నాయకుడు కార్యకర్త అర్హులైన వారి దగ్గరికి వెళ్లి ఇందిరమ్మ ఇల్లు గాని పింఛ న్లు గాని పరిశీలించి వారికి అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత మన పైన ఉన్నది ప్రతి ఇంటికి ప్రతి గ్రామంలో తిరిగి ప్రతి సంక్షేమ పథకాలు వారికి చేరుతుందో లేదో అని తెలుసుకోవాల్సిన బా ధ్యత మన పైన ఉన్నది ప్రతి కార్యకర్త నాయకుడు తమ తమ గ్రామాలలో విభేదాలు లేకుండా తిరి గి అర్హులైన వారి దగ్గర దరఖాస్తులు స్వీకరించి గ్రామ అధ్యక్షులతో కలిసి మంచాల ఎంపీడీవో గా రికి గారికి అందజేయాలి అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సిద్ధంగా ఉంది అన్నారు ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం అని అన్నారు

# కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



- **కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, నాయకులు**

మంచాల వెలుతురు మే 22:

మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఎడ్మ నరేందర్ రెడ్డిని మంచాల గ్రామంలోని తన నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానిం చిఅభినందనలు తెలిపిన మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి ముది రాజ్ ఆయన వెంట ఆరుట్ల గ్రామ మాజీసర్పంచ్ ఆనంగళ్ళ యాదయ్య కాంగ్రెస్ పార్టీ మండలం నాయకుడు రావుల భాష సీనియర్ నాయకుడు పంబల బుగ్గ రాములు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మార లక్ష్మణ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ఉన్నారు ఈ సందర్భంగా కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ మాట్లాడుతూ ఎడ్మనరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చే సిన సేవలను గుర్తించి మండల అధ్యక్షుడుగా నియమించినందుకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కు మార్ గౌడ్ గారికి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహా రెడ్డి గారికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీ పదవులు గాని నామినేటెడ్ పదవులు గాని మొదటి నుండి పార్టీ కోసం చే స్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులను గుర్తించి పదవులు ఇవ్వాలని మీడియా ద్వారా అధిష్టానాన్ని కోరారు

# జవహర్ నగర్ డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్



- **శాశ్వత పరిష్కారం కోసం సమాలోచనలు**

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మే 22:

మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం శుక్రవారం పర్యాడించి బృందం రాంకీ సంస్థ ప్రతినిదులతో చర్చలు జరిపింది. మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి లు గౌరవ ముఖ్యమంత్రి అదేశాల మేరకు డంపింగ్ యార్డు ను పరిశీలించడం జరిగింది. రోజు వారిగా వచ్చే చెత్త ఎంత శుద్దీకరణ కోసం ఏలాంటి పద్ధతులు అవలంబిస్తున్నారు... ప్రజలకు నష్టం జరగకుండా ఉండాలంటే ఏం చేయాలనేదాని మీద అద్యయనం చేయాలని సూచించారు... ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, RTA మెంబెర్ జైపాల్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ముప్పు రామ రావు,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సదానంద్, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జేఏసీ నాయకులు పాల్గొన్నారు

# ఫోటోగ్రాఫర్ కరుణాకర్ కుటుంబానికి అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్..

- 100 కిలోల బియ్యాన్ని తక్షణ సాయంగా అందించిన సమ్మి గౌడ్ చిలువేరు
- సమ్మిగౌడ్ సేవలు వెలకట్టలేనివి - ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్..
- ప్రజల కోసం పరితపించే నాయకుడు సమ్మిగౌడ్ - దండు శ్రీను, వెంకట్ కన్నా



కేసముద్రం వెలుతురు మే 22:

కేసముద్రం మున్సిపాలిటీలోని అమీనాపురం ఎస్సీ కాలనీకి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇనుముల కర్ణాకర్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కొద్ది రోజుల క్రితం బ్రెయిన్‌లో నరాలు చిట్లి రక్తస్రావం కావడంతో ఆయనను చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ కు తరలించగా,చికిత్స పొందుతూ మృతి చెందారు.. ఆయనకు భార్య సుజాత, కుమారుడు షాన్, కుమార్తె రక్షిత ఉన్నారు.

ఈ విషాద వార్త ను స్థానిక మిత్రులు వెంకట్ కన్నా, దండు శ్రీను ,కేసముద్రం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మిత్రులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గారి కి విషయం తెలియజేయగా వెంటనే స్పందించిన మృతుడి కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్‌గా ఎన్నో సంవత్సరాలుగా ప్రజల జీవితాల్లోని మధుర జ్ఞాపకాలను తన కెమెరాలో బంధించిన కర్ణాకర్ మరణం ఎంతో బాధాకరమన్నారు. మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.

సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామిగా ఉంటుందని, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. మృతుడి కుటుంబానికి ధైర్యం చెబుతూ ఫౌండేషన్ తరఫున తక్షణ సహాయం కింద ఒక క్వింటాల్ బియ్యాన్ని కుటుంబానికి అందించారు..భవిష్యత్ లో కరుణాకర్ పిల్లల చదువుల కోసం అండగా ఉంటానని తెలియజేసారు..

ఈ సందర్భంగా వెంకట్ కన్నా, శ్రీను, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ సొంత మనుషులే పట్టించుకోని ఈ రోజుల్లో కొన్ని సంవత్సరాలుగా సమ్మన్నా సహాయం కావాలి అంటే తనకు ఉన్నదాంట్లో భాదిత కుటుంబాలకు సహాయం చేసే సేవలు ఈ సమాజం లో వెళ్లకట్టలేనివి అని, అయన మిత్రులుగా గర్వపడుతున్నామని, విషయం తెలియజేయగానే స్పందించి సహాయ చేసిన సమ్మిగౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేసారు..

ఈ కార్యక్రమంలో దండు శ్రీను, కళ్లెం శ్రీను, జన్ను కట్టయ్య, చంటి, శరత్, భాస్కర్, కరుణాకర్, శ్యామ్, అనిల్, కృష్ణ, రాజేందర్ కుమార్, అభిలాష్, సుశీల, యాకమ్మ, స్వర్ణలత, రమ, సరిత, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

# అవినీతి వలయంలో రాష్ట్ర ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు

- అటెండర్ స్థాయి నుంచి ఉన్నత అధికారుల వరకు
- సూపర్వైజర్ ఇంటర్వ్యూ అధికారుల కోసమా?
- గతంలో అధికారులపై ఏసీబీ రైడ్స్
- అందిన కాడికి దోచుకుంటున్న ప్రస్తుత సెక్రెటరీ
- అధికారులా? అవనితిపరుల?

హైదరాబాద్ వెలుతురు మే 22:

తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డులో అధికారుల అవనీతికి అంతులేకుండా పోతుంది. ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి తన సొంత నియమా నిబంధనలకు అడ్డు అదుపు లేకుండా అవనితి వలయంలో కూరుకుపోయింది. లంచం లేనిదే వేశ్య మంచం ఎక్కదు అన్న చందంగా ఈ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మారిందని పలువురు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఈ సెక్షన్లో అటెండర్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అవినీతిలో మునిగి తేలుతున్నారు. ప్రస్తుతం ఈ సెక్రెటరీగా ఉన్న అధికారి తాను అడిగినంత సొమ్ము ఇవ్వకపోతే లేనిపోని నిబంధనలు పెట్టి ఎలక్ట్రికల్ ఏ గ్రేడ్ లైసెన్సులు ఆపివేస్తారు.

**మారని అధికారి తీరు :**

సి ఈ ఐ జి పనిచేసే అధికారులపై పలుమార్లు ఏసీబీ రైట్స్ జరిగాయి. నిజామాబాద్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ గా పని చేసినప్పుడు ప్రస్తుతం సెక్రటరీగా ఉన్న కాంతారావు ఏసీబీకి పట్టుపడ్డారు. ప్రస్తుతం సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఏసీబీకి పట్టుబడిన అధికారులు రాజకీయ ఉన్నత అధికారులు అన్న దండలతో మళ్ళీ కుర్చీ సంపాదించుకుంటున్నారు. ఏసీబీకి పట్టుబడిన ఈ అధికారి తీరు మారడం లేదని పలువురు కాంట్రాక్టర్లు వాపోతున్నారు. తీరు మారని అధికారి అంతా మా ఇష్టం మేము ఏది చెబితే అది జరగాల్సిందేనని బహిరంగంగానే తెలుపుతున్నాడు. అయినా సదురు ఉన్నత అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు.

సూపర్వైజర్ ఇంటర్వ్యూ అధికారుల కోసమైనా?.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంక విద్యార్థుల జీవితాలు మారుతాయి అనుకున్న మారడం లేదు. ఉన్నత చదువులు చదివి నా ఉద్యోగాలు రావడం లేదు. ప్రైవేటు ఉద్యోగం చేసుకొని జీవితం గడపాలనుకుంటున్న విద్యార్థులు b tech (eee), diploma (eee)వివిధ రకాల(11kv, 33kv, all voltege ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారి నైపుణ్యం బట్టి సూపర్వైజర్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. కానీ నైపుణ్యం, ఉన్నా లేకున్నా వారికి సంబంధం లేదు. 11kvi 5000,33kv 12000,all voltages certificate ku 60000/ ధర పలుకుతుంది. సూపర్వైజర్ ఇంటర్వ్యూ కోసం వచ్చిన విద్యార్థులకు ఎన్ని సంవత్సరాలు నైపుణ్యం ఉన్న పట్టించుకోరు ఏమి నైపుణ్యం లేకున్నా తన చేతులు తడిపితే తన కావాల్సిన పర్మిట్ అందజేస్తారు సదరు ఈ అధికారి. ఈ సెక్రటరీకి చేతులు తడపకపోతే విద్యార్థికి ఒక్క సమాధానం చెప్పలేకపోయాడని భయబంతులకు గురిచేసి మళ్లీ ప్రిపేర్ రావాల్సిందిగా పలువురు ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులు వాపోతున్నారు. ఈ లైసెన్సింగ్ బోర్డు కార్యదర్శి మూడు నెలలు లోపు రిటైర్మెంట్ ఉండటం వలన అందిన కార్డు దోచుకుంటున్నాడు. ఎలక్ట్రికల్ ఏ గ్రేడ్ లైసెన్స్ వివిధ రకాల ఓల్టేజ్ను బట్టి 13000 వేల రూపాయల నుంచి 17వేల రూపాయల వరకు దండుకుంటున్నారు. సూపర్వైజర్ పర్మిట్ తీసుకున్న వ్యక్తికి కొన్ని అని కారణాల వలన మర్చిపోతే ఎలా మర్చిపోతారని మరోసారి మర్చిపోకుండా లాప్సుడు అయిన సూపర్వైజర్ కు పర్మిట్ కు 6000 నుంచి 10000 వరకు ఒక్కొక్క పర్మిట్ ఒక్కొక్క రేటు పెట్టి దోచుకుంటున్నాడు. ఈ సూపర్వైజర్ ఇంటర్వ్యూలు అధికారుల అవినీతి కోసమా? విద్యార్థుల కోసమా, అధికారుల అవనితి కోసమైతే డైరెక్ట్ గా ఇంటర్వ్యూలు ఎందుకు డబ్బులు ఇస్తామని వారు విద్యార్థులు వాపోతున్నారు. కావలసినంత చేతులు తడుపుతామని మాకు కావాల్సిన సర్టిఫికెట్ ఇస్తే చాలని వాళ్ళు విద్యార్థులు తెలుపుతున్నారు.




ఉన్నత అధికారిపై అవినీతి ఆరోపణలు కలిగిన వ్యక్తి అని రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగంగానే ప్రెస్ మీట్ పెట్టి తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ శాఖ మంత్రి ప్రిన్సిపాల్ సెక్రెటరీ పట్టించుకోని విద్యార్థులబంగారు భవిష్యత్తుకు దారి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పట్టించుకునే ఎడల ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ఆంధ్ర కార్యక్రమాలు ధర్నాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# తిరుమల గ్రూప్ కొత్త అవుట్ లైట్



చాంద్రాయణగుట్ట వెలుతురు మే 22:

బజాజ్ ఆటో కు చెందిన బజాజ్ చెతక్ ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల్లో ముందంజలో ఉన్న తిరుమల గ్రూప్, శుక్రవారం రోజున చాంద్రాయణగుట్టలో తమ మూడవ బజాజ్ చెతక్ అవుట్‌లెట్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయులు అసవుద్దీన్ ఓవైసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

బజాజ్ చెతక్ ఎలక్ట్రిక్ వాహనాలు ప్రారంభ ధర ₹91,000/ నుంచి అందుబాటులో ఉండగా, ఈ నూతన షోరూమ్‌లో సేల్స్, సర్వీస్ మరియు స్పేర్స్‌కు సంబంధించిన అన్ని సౌకర్యాలు ఒకే చోట వినియోగదారులకు అందించబడుతున్నాయి.

తిరుమల గ్రూప్ యజమాని శ్రీ శ్రీధర్ కోకా గారు మరియు వారి కుమారుడు గౌతమ్ కోకా గారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ద్విచక్ర వాహన రంగంలో 25 సంవత్సరాల విశేష అనుభవాన్ని కలిగి ఉన్నారు.

“నమ్మకం, పారదర్శకత మరియు జట్టు పని” అనే వ్యాపార సిద్ధాంతంతో తిరుమల గ్రూప్ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదిస్తూ కలసికట్టుగా పనిచేద్దాం

# నిధులు ఉన్నా రోగులకు తప్పని ఇబ్బందులు




- రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో రోగుల అవస్థలు

రామన్నపేట వెలుతురు న్యూస్ మే 22:

రామన్నపేట ఏరియా ఆస్పత్రిలో మౌలిక వసతుల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా లోనే అధిక ఆదాయం వచ్చే ఆస్పత్రుల్లో ఒకటిగా పేరున్నప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో వార్డుల్లో ఫ్యాన్లు పనిచేయకపోవడంతో పేషంట్లు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. పురుషుల వార్డులో ఫ్యాన్లు తిరగకపోవడంతో పాటు స్విచ్‌బోర్డులు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయని రోగులు వాపోతున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఫ్యాన్లు పనిచేయడం లేదని, ఎండదెబ్బతో చికిత్స కోసం ఆస్పత్రికి వస్తే మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆస్పత్రికి సంబంధించిన మడిగల కిరాయిల రూపంలో ఇటీవల కాలంలో ఏప్రిల్ 16 వరకు రూ.40 లక్షలకు పైగా ఆదాయం వచ్చినప్పటికీ కనీస వసతులు కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వచ్చిన నిధులను ఆస్పత్రి అభివృద్ధికి వినియోగించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శిస్తున్నారు.

ఎండాకాలం ముగిసే వరకు వార్డుల్లో కూలర్లు ఏర్పాటు చేసి, దెబ్బతిన్న స్విచ్‌బోర్డులు మరమ్మతు చేసి రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కేసముద్రంలో ఘనంగా ప్రారంభమైన “అక్షయ డిజిటల్ స్టూడియో”





- ముఖ్యఅతిథులుగా హాజరైన అల్లం నాగేశ్వర్ రావు, చిలువేరు సమ్మయ్య గౌడ్
- యువత స్వయం ఉపాధితో ముందుకు రావాలని పిలుపునిచ్చిన నాయకులు

కేసముద్రం టౌన్, వెలుతురు మే 22:

కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్.ఆర్ స్కూల్ గర్ల్స్ ప్రకాష్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన “అక్షయ డిజిటల్ స్టూడియో” ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కౌన్సిలర్ వీరేష్ కలిసి స్టూడియోను ప్రారంభించారు. పూజా కార్యక్రమాల నడుమ జరిగిన ఈ వేడుకకు స్థానిక ప్రజలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.

ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగంలో అడుగులు వేయడం సమాజానికి మంచి సంకేతమని అన్నారు. ఆధునిక సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన అక్షయ డిజిటల్ స్టూడియో భవిష్యత్తులో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే స్టూడియో యజమానికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. స్థానిక ప్రజలు ఈ స్టూడియో సేవలను వినియోగించుకొని యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య, తీగల వెంకటేశ్వర్లు, స్థానిక క్రిష్టియన్ పాస్టర్లు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు, యువకులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శతావధానం కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరించిన డాక్టర్ కె వి.రమణ



హైదరాబాద్ వెలుతురు మే 22:

శుక్రవారం రోజున కె.వి.రమణాచారి ఆఫీసులో సురవరం ప్రతాపరెడ్డి గారి 130వ జయంతి సందర్భంగా డాక్టర్ మల్లుగా అంజయ్య శతావదాని చే రవీంద్రభారతిలో రెండు రోజులు మే 27,28 తారీకుల్లో శతావధానం కార్యక్రమం వాల్ పోస్టర్ సాహితీ సాంస్కృతిక బంధువు తెలంగాణ ప్రభుత్వ పూర్వసలదారులు డాక్టర్ కె.వి.రమణాచారి చేతుల మీదుగా ఆవిష్కరణ మహోత్సవం జరిగింది రమణాచారి మాట్లాడుతూ తెలంగాణలో అవధాన విద్య చాలా అవసరం అష్టావధానాలు శతవధానాలు మన తెలంగాణ ప్రాంతంలో బాగా సభలు జరగాలి శతవదానం అంటే సాక్షాత్తు అమ్మవారి చే పలికించేటట్లు నిష్ఠతో శ్రద్ధతో శతవదానం చెయ్యాలి అని మంచిగా జరగాలి అని డాక్టర్ మలుగ అంజయ్య అవధానిని ఇలాంటి శతావదానాలు మరిన్ని చేయాలని ఆశీర్వదించారు తెలంగాణ ప్రాంతంలో అవధాన వికాసం బాగా పెరిగి ప్రతి జిల్లాలో శతవధానాలు చేయాలని వారిని కోరారు ప్రారంభ సభకు హాజరవుతానని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి, అవధాని అంజయ్య, గంట మనోహర్ రెడ్డి, ప్రముఖ సాయితీవేత బి జయ రాములు, గోల్కొండ సాహితీ కళా సమితి అధ్యక్షులు అర్థ చంద్ర ప్రకాశ్ రెడ్డి కార్యక్రమ నిర్వహణ పీ బడే సాబ్ తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు

# బిగ్ టీవీ మీడియా రంగానికే కళంకం..!

- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై దుష్ప్రచారం వెనుక రాజకీయ కుట్ర
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొలగాని వెంకటేష్ గౌడ్ ఫైర్



హైదరాబాద్, వెలుతురు మే 22:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారిపై కొన్ని మీడియా సంస్థలు, ముఖ్యంగా ‘బిగ్ టీవీ’ చేస్తున్న అసత్య ప్రచారం పూర్తిగా రాజకీయ కుట్రలో భాగమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా పొలగాని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ గారు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజానాయకుడని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, కేడర్ సమన్వయం, జిల్లా స్థాయి పర్యటనలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆయన నిరంతరం చురుకుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

పదవుల పంపకాల విషయంలో ఎలాంటి పక్షపాతం లేదని, స్థానిక నాయకులు, ఎమ్మెల్యేలు, పార్టీ కేడర్ అభిప్రాయాల మేరకే అన్ని నిర్ణయాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో మరింత బలహీనపరచాలనే ఉద్దేశంతో కొంత మీడియా కావాలనే తప్పుడు కథనాలు ప్రసారం చేస్తోందని ఆరోపించారు.

ముఖ్యమంత్రి A.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో టీపీసీసీ అధ్యక్షుడు కీలక పాత్ర పోషిస్తున్నారని వెంకటేష్ గౌడ్ కొనియాడారు.

“ప్రజలకు నిజాలు చెప్పాల్సిన మీడియా సంస్థలు రాజకీయ ప్రయోజనాల కోసం అబద్ధాలను ప్రచారం చేయడం మీడియా రంగానికే కళంకం” అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.

‘బిగ్ టీవీ’ వంటి మీడియా సంస్థలు ఇకనైనా అసత్య ప్రచారాన్ని ఆపాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ దుష్ప్రచారాలను తిప్పికొట్టి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మాజీ సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి మాతృమూర్తి మృతి పట్ల చిరుమర్తి సంతాపం



**నార్కట్ పల్లి వెలుతురు మే 22:** నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామ మాజీ సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి గారి మాతృమూర్తి అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని కలిగి ఉండాలని ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చిరుమర్తి యాదయ్య మేకల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అద్దెంకి సోమయ్య - సావిత్రమ్మ జ్ఞాపకార్థంగా 100 మందికి అన్నదానం



**నార్కట్ పల్లి వెలుతురు మే 22:** టీజీఎస్‌డబ్ల్యూసీ రిటైర్డ్ రీజియన్ మేనేజర్, ఎంజేఎఫ్ లయన్ అద్దెంకి కృష్ణమాచారి తన తల్లి దండ్రులు అద్దెంకి సోమయ్య సావిత్రమ్మ జ్ఞాపకార్థంగా "మనం స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలో 558వ రోజు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షాటన చేసే వారు, నిరుపేదలు, బాటసారులు, నిస్సహాయులు కలిపి 100 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. అద్దెంకి కృష్ణమాచారి మాట్లాడుతూ తమ తల్లి దండ్రులు ఎంతో కష్టపడి తమను ఉన్నత స్థాయికి తీసుకువచ్చారని, వారు భౌతికంగా దూరమైనా తమ హృదయాల్లో ఎల్లప్పుడూ నిలిచిపోతారని తెలిపారు. కష్టపడి ఎదగడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, నిరుపేదల ఆకలి తీర్చడం వంటి విలువలను తమ తల్లిదండ్రుల నుంచే నేర్చుకున్నామని చెప్పారు. అందుకే ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని పేర్కొన్నారు. అద్దెంకి కృష్ణమాచారి సతీమణి సంధ్యారాణి మాట్లాడుతూ "ఈ రోజు 100 మంది ఆకలిని తీర్చడం ద్వారా మా అమ్మా నాన్నలను చూసుకున్న ఆనందం కలిగింది" అని భావోద్వేగంగా తెలిపారు. నిత్య అన్నదాన కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మైత్రి మెడికల్ నాగచారి, జి. సత్యనారాయణ చారి, విక్రమాచారి, గుంటూరి ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాలను బైండ్ ఓవర్ కేసులతో అణచలేరు : ఎస్ఎఫ్ఐ



**నార్కట్ పల్లి వెలుతురు మే 22:** నల్లగొండ జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ సంయుక్త పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమ ఔట్సోర్సింగ్ నియామకాలను ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులపై బైండ్ ఓవర్ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని తీవ్రంగా ఖండించారు.అక్రమాలకు పాల్పడకపోతే విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పోయి, పోలీసు కేసులతో ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం వీసీ, రిజిస్ట్రార్ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేస్తూ రోస్టర్ నిబంధనలు, పారదర్శకత లేకుండా నియామకాలు చేపడుతున్నారనే ఆరోపణలు వస్తున్న మయంలో వాటిపై స్పష్టత ఇవ్వకుండా విద్యార్థి నాయకులను టార్గెట్ చేయడం దారుణమన్నారు. యూనివర్సిటీలో అక్రమాలను బయటపెడుతున్న నాయకులపై ఒత్తిడి తెచ్చి ఉద్యమాన్ని ఆపేయాలని చూస్తే విద్యార్థి సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ విద్యార్థి సంఘం BRSV నాయకుడు వాడపల్లి నవీన్‌ను నార్కెట్‌పల్లి పోలీసులు ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, అక్రమాలను ప్రశ్నించే ప్రతి విద్యార్థి గొంతును అణచివేయాలని చూస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తమ వైఖరిని తక్షణమే మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. అలాగే BRSV విద్యార్థి సంఘ నాయకులపై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.

# అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నవ్యకు ఘన నివాళి



**నార్కట్ పల్లి వెలుతురు మే 22:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చెర్వుగట్టుకు చెందిన నవ్య గారు మృతిచెందిన విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నవ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ఆత్మస్థైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెరువుగట్టు దేవస్థానం మాజీ ఛైర్మన్ మేకల రాజిరెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**నార్కట్ పల్లి వెలుతురు మే 22:** నార్కెట్‌పల్లి పట్టణంలోని శబరి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించిన దుబ్బాక నరేష్ గారి కుమార్తె, కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆశీర్వాదాలు అందించిన ఆయన, వారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, విద్యా విజ్ఞానాలతో ఎదగాలని మనస్ఫూర్తిగా అభిలషించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. చిన్నారుల పట్టువస్త్రాలంకరణ వేడుకకు హాజరైన అతిథులు కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా దుబ్బాక నరేష్ కుటుంబ సభ్యులు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిన్నారులకు ఆశీస్సులు అందించారు.

# నడింపల్లి రవి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన దూదిమెట్ల సత్తయ్య



**నార్కట్ పల్లి వెలుతురు మే 22:** నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి రవి ఇటీవల అకాల మరణం చెందగా, ఈరోజు నిర్వహించిన వారి దశదినకర్మ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి మండల మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని మృతునికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో తొమ్మిదవ వార్డ్ సభ్యుడు నడింపల్లి నరేష్, నడింపల్లి శ్రీహరి, నడింపల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన వారు, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. కార్యక్రమానికి హాజరైన బంధుమిత్రులు, స్థానికులు మృతునికి నివాళులర్పించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# వడదెబ్బతో యాదగిరిగుట్టలో వ్యక్తి మృతి



**యాదగిరిగుట్ట, మే 22 వెలుతురు న్యూస్:** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన సుంచు శ్రీనివాస్ ( 58 ) అనే వ్యక్తి వడదెబ్బకు గురై శుక్రవారం మృతి చెందిన సంఘటన యాదగిరిగుట్టలో చోటుచేసుకుంది . పాత గుట్ట ఆలయానికి వెళ్లే దారిలో ఒక చిన్న రేకుల షెడ్డులో ఆయన ఒక దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో వడగాలులు ఎండల తీవ్రతకు రెకుల షెడ్డు వేడికి ఆయన తీవ్రమైన అస్వస్థతకు గురయ్యారు గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఉండడంతో పాటుగా తీవ్రమైన ఎండలతో వడదెబ్బ తగిలి ఆయన ఒక్కసారిగా అస్వస్థతకు గురై సోమసిలి పడిపోయారు. దీంతో అక్కడున్నవారు గమనించి ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు ఆయనను పరిశీలించిన అనంతరం మృతి చెందినట్లు ధృవీకరించారు తీవ్రమైన ఎండలతో వడదెబ్బకు గురై 58 సంవత్సరాల వయసుగల సుంచు శ్రీనివాస్ మృతి చెందినట్లు వారు తెలిపారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అధికారులు తగిన విధంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం



- **సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం**
- **ప్రజా ప్రభుత్వంలో మాలలకే సీట్లు, పదవులు**
- **ప్రతి నియోజకవర్గంలో 50 వేల మాదిగ ఓటర్లు**
- **మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు**
- **బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారం**
- **మాదిగల మహాశక్తి జండా ఎగరాలని పిలుపు**

**సూర్యాపేట, మే 22 (వెలుతురు):** ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. జిల్లా కేంద్రంలో జె ఫంక్షన్ హాల్లో మాదిగల ఓట్లు మాదిగలకే అనే నినాదంతో మాదిగ మహాశక్తి నాయకులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ మాదిగల బతుకులు మారడం లేదని రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు ఉంటే అగ్రకులాలైన రెడ్లు, కమ్మలు వెలమలు, అధికారాన్ని చలాయిస్తూ మాదిగలను, బహుజన కులాలను పావులుగా, ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకుంటే మన సత్తా ఏందో తెలుస్తదని ఓటుకి ఎంత బలం ఉందో అగ్రకులాల కు వణుకు పుడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు మంది పైగా మాదిగలు ఉన్నారని మన ఓట్లు మనమే వేసుకుంటే బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. మాదిగల మహాశక్తి జండా ఎగరాలని రిజర్వేషన్లు ఉన్న ఫలాలు అందటంలో పాలకులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాల కుటుంబాలకే, సీట్లు మంత్రి పదవులు దక్కాయని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ప్రొఫెసర్ కనకయ్య, దుర్గయ్య గౌడ్, బండారు సుధాకర్, కేవీ, మాచర్ల సైదులు, డేవిడ్, మస్తాన్ ,దయానందం, ,జయశంకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏ బి జి పి దేశవ్యాప్త ఉద్యమం

- **ఏబిజిపి నేతలు నాగమల్ల సురేష్, నలువాల రాజేందర్, సురభి శ్రీధర్..**

**కరీంనగర్ వెలుతురు మే 22:**
ఎం ఆర్ పి ప్రస్తుతం వినియోగదారుల రక్షణ సాధనం కాకుండా, మార్కెటింగ్ , ధరల మోసం చేసే సాధనంగా మారిందని, మాక్సిమం రిటైల్ ప్రైస్ (ఎమ్మార్పీ)నియంత్రణ చట్టం తీసుకురావాలని , వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏ బి జి పి దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తుందని అఖిల భారతీయ గ్రహక్ పంచాయతీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్, జిల్లా అధ్యక్షులు నలువాల రాజేందర్ , కార్యదర్శి సురభి శ్రీధర్ తెలిపారు. వినియోగదారులుకు జరుగుతున్న అన్యాయం, మోసాలపై ఏ బి జి పి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ ద్వారా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీలు తమ ఇష్టానుసారం అత్యధిక ఎమ్మార్పీ పెట్టి తర్వాత భారీ డిస్కౌంట్లు ప్రకటించి వినియోగదారులను మోసం చేస్తున్నాయన్నారు. అసలు తయారీ ఖర్చుతో పోలిస్తే ధరలు అనేక రెట్లు పెంచుతున్నారని ,.ఆన్లైన్లో మాల్స్‌లో ఒకే వస్తువుకు విపరీత ధర తేడాలు ఉంటున్నాయన్నారు.
వినియోగదారుడికి అసలు ధర, లాభం, సరైన



విలువ గురించి స్పష్టత ఉండడం లేదన్నారు. అందుకే ఎబిజీపి వినియోగదారులను చైతన్యవంతులు చేయడానికి, మోసాలను అరికట్టడానికి దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధానంగా ఎం.ఆర్.పి పై గరిష్ట పరిమితి (సీలింగ్) నిర్ణయించే చట్టం తీసుకురావాలనీ,ఉత్పత్తిపై తయారీ ఖర్చు జీఎస్టీ చెల్లించిన మొదటి అమ్మకపు ధర తప్పనిసరిగా ముద్రించాలనీ,మోసపూరిత డిస్కౌంట్ లపై నిషేధం విధించాలనీ, ఎమ్మార్పీ దుర్వినియోగాన్నినియంత్రించేందుకు స్వతంత్ర కమిషన్/అథారిటీ ఏర్పాటు చేయాలని, ఉల్లంఘనలకు కఠిన శిక్షలు విధించేలా చట్ట సవరణలు చేయాలనీ వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు . ప్రధాన డిమాండ్లను కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకు వెళ్లడానికి వినతిపత్రం సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# హుగ్గెల్లి గ్రామంలో రూ.12 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- **ఎస్సీ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు...**
- **హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమలా శ్రీనివాస్ రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు మే 22 :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమలా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో కాలనీలో బురద, నీటి నిల్వల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు రాకపోకల్లో సమస్యలు



పడుతున్నారని ఆమె తెలిపారు. ఈ సీసీ రోడ్డు పూర్తయిన తర్వాత కాలనీలో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి వాడకు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు కృషి జరుగుతోందని ఆమె కొనియాడారు. హుగ్గెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాడి వీరేశంకి 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ దంపతులు

**జహీరాబాద్ వెలుతురు, మే 22 :**
ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త, ఆధ్యాత్మికవేత్త, సమాజ సేవకుడు, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ సంస్థల అధ్యక్షుడు అల్లాడి వీరేశం 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 27వ వార్డ్ కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ దంపతులు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అల్లాడి వీరేశం గారు తమ ఆధ్వర్యంలో అనేక ఆధ్యాత్మిక సంస్థలను విజయవంతంగా నిర్వహిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. గతంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి ఆశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అల్లాడి వీరేశం గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# డయాలసిస్ పేషెంట్లకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్, వెలుతురు మే 22:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డయాలసిస్ పేషెంట్ల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కిడ్నీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం భరోసాగా నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 4,710 మంది డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు అందించగా, తాజాగా మరో 2,356 మంది డయాలసిస్ బాధితులకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేసింది. ఈ ఫైల్‌పై పంచాయతీ గ్రామీణాబివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తాజాగా సంతకం చేయగా, వచ్చే నెల నుంచి లబ్ధిదారులు పెన్షన్లు అందుకోనున్నారు. అలాగే మరో 488 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని, అర్హులైన వారికి త్వరలోనే పెన్షన్లు మంజూరు చేస్తామని అధికారులు వెల్లడించారు. డయాలసిస్ చికిత్స కోసం బాధితులు తరుచూ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తుండటంతో పాటు మందులు, ప్రయాణ ఖర్చులు, జీవనోపాధి కోల్పోవడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న రూ.2016 చేయూత పెన్షన్ వారికి ఆర్థికంగా ఊరటనిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, డయాలసిస్ పేషెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం మానవీయ కోణంలో అర్థం చేసుకుంటోందన్నారు. ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి బాధితుడికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజా పాలనలో సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అత్యవసర సమయంలో ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.



| S.No. | District | No.of Patients |
|---|---|---|
| 1 | Adilabad | 46 |
| 2 | Bhadradri-Kothagudem | 88 |
| 3 | Hanumakonda | 22 |
| 4 | Hyderabad | 383 |
| 5 | Jagtial | 56 |
| 6 | Jangaon | 21 |
| 7 | Jayashankar-Bhupalpally | 11 |
| 8 | Jogulamba-Gadwal | 3 |
| 9 | Kamareddy | 38 |
| 10 | Karimnagar | 97 |
| 11 | Khammam | 153 |
| 12 | Komarabheem-Asifabad | 39 |
| 13 | Mahabubabad | 23 |
| 14 | Mahabubnagar | 13 |
| 15 | Mancherial | 54 |
| 16 | Medak | 47 |
| 17 | Medchal-Malkajgiri | 167 |
| 18 | Mulugu | 15 |
| 19 | Nagarkurnool | 38 |
| 20 | Nalgonda | 170 |
| 21 | Narayanpet | 22 |
| 22 | Nirmal | 45 |
| 23 | Nizamabad | 175 |
| 24 | Peddapalli | 56 |
| 25 | Rajanna-Sircilla | 34 |
| 26 | Rangareddy | 201 |
| 27 | Sangareddy | 116 |
| 28 | Siddipet | 79 |
| 29 | Suryapet | 36 |
| 30 | Vikarabad | 49 |
| 31 | Wanaparthy | 23 |
| 32 | Warangal | 19 |
| 33 | Yadadri-Bhuvanagiri | 17 |
| | | 2356 |

# పోక్సో కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ది అత్యుత్సాహం

- **విచారణను ప్రభావితం చేసేలా మాట్లాడడం సరికాదు.**
- **మేధావిగానే ఉండండి, బానిసగా మారొద్దు.**
- **బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**

**కరీంనగర్ వెలుతురు మే 22:**
